RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 110 పేజీలు: 08 శనివారం04అక్టోబర్2025



# రేవంత్ రెడ్డిని వదిలి పెట్టను

ప్రజా గొంతుక డెస్క్ పీకే మాట్లాడుతూ..రాహుల్ గాంధీ కూడా రేవంత్ ను రక్షించలేరు. ఎవరూ రక్షించలేరు. మేము ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఓడించడం ఖాయం అని చెప్పారు. పీకే రాజకీయ వ్యూహకర్తగా పనిచేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి తన సాయాన్ని కోరినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు.రేవంత్ రెడ్డి మూడు సార్లు ఢిల్లీలో మిమ్మల్ని కలిశారు. తెలంగాణకు సంబంధించిన విషయంలో సహాయం అడిగారు. నేను సహాయం చేయలేదు. కానీ ఇప్పుడు సీఎం అయ్యాక, బీహారీలను అవమానించేంత అహంకారిగా రేవంత్ మారారు. నేను బీహార్ కు చెందిన వ్యక్తిని. మా డీఎన్ఏ తక్కువ అయితే..మా సహాయం ఎందుకు కోరారు. మేము తెలంగాణకు వచ్చి రేవంత్ రెడ్డిని ఓడిస్తామంటూ వ్యాఖ్యానించారు.

# రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు



ప్రజా గొంతుక డెస్క్ మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం కొనుగోళ్లు రికార్డు స్థాయిలో జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా రూ. 419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇందులో సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేయగా, అక్టోబర్ 1వ తేదీన రూ. 86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి. ఇక సెప్టెంబర్ 26 తేదీ నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయి.

# రాజకీయాల నుంచి జగ్గారెడ్డి బ్రేక్

ప్రజా గొంతుక డెస్క్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనని తేల్చి చెప్పారు.మరో 10 సంవత్సరాల గ్యాప్ తీసుకున్న తర్వాతనే తాను మళ్ళీ ఎన్నికల బరిలో నిలబడతానన్నారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. అసలు ఏమైందని ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు? అన్న చర్చ గట్టిగానే జరుగుతోంది.








# త్వరలో తెలంగాణ అధ్యక్షుడినియామకం?

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నారు టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు. కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా తర్వాత తెలంగాణ టీడీపీకి అధ్యక్షుడు లేకుండా పోయాడు. దాదాపు రెండేళ్లుగా తెలంగాణలో పార్టీకి అధ్యక్షుడు లేడు. దీంతో పార్టీ ఏ కార్యక్రమాలను చేపట్టలేకపోతోంది. దీంతో అసలు రాష్ట్రంలో పార్టీ మనుగడలో ఉందా అన్న సందేహంతో టీడీపీలో ఉన్న నేతలు, క్యార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఆలస్యం చేయకుండా తెలంగాణ టీడీపీకి అధ్యక్షుడిని నియమించాలని పార్టీ ముఖ్య నేతలు కొందరు చంద్రబాబుకు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. దీంతో తెలంగాణ నేతలతో ఇటీవల టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు..పార్టీ పరిస్థితిపై ఆరా తీసినట్లు సమాచారం



# జెడ్పిటిసి, ఎంపిటిసి

# కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ఇలా..

ప్రజా గొంతుక డెస్క్ అభ్యర్థుల ఎంపికపై కూలంకుశంగా చర్చ జరిగింది. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత డీసీసీలకే అప్పగించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులే స్థానికంగా బలాల ఆధారంగా ఎంపిక చేసుకునే వీలు కల్పించారు. జెడ్పీటీసీల విషయంలోనూ డీసీసీ అధ్యక్షులు నలుగురు అభ్యర్థులను ఎంపిక చేసి పీసీసీ అధ్యక్షుడికి పంపుతారు. అధిష్టానం రహస్యంగా సర్వే నిర్వహించి, నలుగురిలో ఒకరి పేరు ను ఖరారు చేస్తారు. అభ్యర్థుల జాబితాను మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జులు అధిష్టానానికి అందజేసినట్లు సమాచారం.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం04అక్టోబర్2025

# ఎన్నికల కోడ్ ను ఉల్లంగించి

## అవమానకర వ్యాఖ్యులు చేస్తే కఠిన చర్యలు



కుల్కచర్ల ఎస్ ఐ. రమేష్ కుమార్. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల ప్రజలకు, ముఖ్య నాయకులకు కుల్కచర్ల ఎస్ ఐ.రమేష్ కుమార్ కొన్ని సూచనాలు చేశారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎవరైనా వ్యక్తి,రాజకీయ పార్టీ, కులం లేదా మతం మీద దుష్ప్రచారం,అవమానకర వ్యాఖ్యలు,తప్పుడు వార్తలు లేదా ద్వేష ప్రసంగం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి చర్యలు సోషల్ మీడియా వేదికల ద్వారా గానీ,బహిరంగ వేదికల ద్వారా గానీ,ప్రత్యక్షంగా గానీ జరిగితే అవి చట్టపరమైన నేరాలుగా పరిగణించబడతాయని సూచించారు.దోషులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లకు హెచ్చరికగ్రూప్‌లో సందేశాలు కేవలం అడ్మిన్స్ ద్వారానే పంపబడాలి.అడ్మిన్ అనుమతిని ఉపయోగించి ఎవరు అయినా దుష్ప్రచారం చేస్తే,ఆ అడ్మిన్ కూడా నేరానికి పాల్పడినట్లుగా పరిగణించి కేసులో భాగస్వామిగా చేయబడతారని అన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన చిట్టేడి జనార్ధన్ రెడ్డి



వలిగొండ ప్రజా గొంతుక మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది సమాచారం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని ఆదుకుంటానని చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వలిగొండ మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చిట్టేడి జనార్ధన్ రెడ్డిఈ కార్యక్రమంలో బండి రవి కుమార్. ఆవుల స్వామి కళ్లెం బాల శంకర్ కళ్లెం అంజయ్య ఎర్ర రాముల మొగులయ్య మారగోని శ్రీను ఎర్ర నరసింహ గణేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి హారీష్ రావును కలిసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు, భారత రాష్ట్రసమితి వ్యవస్థాపక నాయకులు తన్నీరు హరీష్ రావు ను హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు మాజీ శాసనసభ్యులు,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.



# స్వాతంత్ర సమరయోధురాలు దమ్మాలపాటి రోశమ్మ కి నివాళు లర్పించిన జవ్వాజి ఆనందరావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు కీర్తిశేషులు దమ్మాలపాటి రోశమ్మ గారు ఇటీవల మరణించగా వారి గృహాన్ని దర్శించి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన జవ్వాజి ఆనందరావు ఈ కార్యక్రమం లో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం జల్లేపల్లి ప్రసాద్ బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు రాజేష్ జన్మదిన వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వనమా సూరి..అతిథులుగా హాజరైన ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా నకరికంటి రమేష్..అభినందనలు తెలిపిన మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు బాలస్వామి, వినోద్.మధిర సీనియర్ జర్నలిస్ట్ మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్ జన్మదిన వేడుకలు చిన్నం వారి టవర్స్ లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన జన్మదిన వేడుకల్లో దుబాసి రాజేష్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి,చేకూరి వినోద్, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, రావూరి కృష్ణ ప్రసాద్, ప్రచార కార్యదర్శులు పసుపులేటి శ్రీనివాసరావు, వేముల నవీన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, తోట సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వనమా సూరి మిరియాల రమణ గుప్త,వనమా కిరణ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నకరికంటి రమేష్ పట్టణ ప్రముఖులు స్నేహితులు జర్నలిస్టులు తదితరులు హాజరై రాజేష్ కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాజేష్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించి అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం పలువురు ప్రముఖులు జర్నలిస్టులు రాజేష్ కి కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు..



# అపద్బాందవుడు భరత్ కుమారుడు...

ఘనపూర్ గ్రామ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ అన్న.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన గజ్జి వెంకటయ్య ఆకస్మికంగా గుండెపోటు వచ్చి మరణించారు. ఈ విషయాన్ని మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ దృష్టికి దళిత సంఘాల సభ్యులు, స్థానిక సంఘం నాయకులు గజ్జి కృష్ణయ్య ద్వారా తీసుకపోవడం జరిగింది. మానవత్వ హృదయంతో తక్షణమే స్పందించి భరత్ కుమార్ సంఘం సభ్యులతో ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం కొరకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.మృతుడు వెంకటయ్య కుటుంబం స్థితిగతి బాగాలేని కారణంగా బిసి కాలనికి చెందిన యువకులు, గ్రామస్తులు అంత్యక్రియల నిమిత్తం 30,000 వేలు ఆర్థిక సహాయం అందించారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని భరత్ కుమార్ అన్నారు. జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గజ్జి కృష్ణయ్య, కుటుంబ సభ్యులు,తదితరులు ఉన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిది..

ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్03//సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిదని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు.నర్సాపూర్ నియోజక వర్గం పరిధిలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధి దారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్ర వారం గోమారం గ్రామంలోని తన నివాసంలో పంపించేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిదని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మన్సూర్, హత్నూర మండల మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు, హరి కృష్ణ,రాజు,రమణ గౌడ్,మోహన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, నర్సింహ రెడ్డి,షేక్ లాయాక్,వీరేశం, ఆంజనేయులు, మహిపాల్ రెడ్డి, కుంట లక్ష్మణ్, నియోజకవర్గం లోని పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు



# నిశ్చితార్ధ వేడుకకు హాజరైన టిఆర్ఎస్ పార్టీ నాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అక్టోబర్/ 4 ఈ రోజు బాపట్ల జిల్లా వేమూరు మండలం వేమూరు గ్రామం లో అశ్వాపురం మాజీ వైస్ ఎంపీపీ కంచుగంట్ల వీరబద్రం,బికృష్ణవేణి దంపతుల కనిష్ఠ పుత్రుడు క్రాంతి కుమార్బిసాయిప్రసన్నల నిరచితార్ధ వేడుకకు హాజరై కాబోయే నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన.. అశ్వాపురం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడుబిమల్లెలమడుగు మాజీ సర్పంచ్ కోడి కృష్ణవేణిబిఅమరేందర్ యాదవ్ దంపతులు మరియు రామచంద్రపురం మాజీ ఉప సర్పంచ్ మొగిళ్ల వీరారెడ్డిబికళావతి దంపతులు



# పటాన్‌చెరులో ఘనంగా దసరా వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 03 పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం సాయంత్రం ఘనంగా దసరా వేడుకలు నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమానికి మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్యాలయంలో జరిగిన ద్వజాపతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం జిహెచ్ఎంసి మల్టీపర్పస్ హాల్ వద్ద నిర్వహించిన శమి పూజలో పాల్గొని సంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చారు అనంతరం శ్రీ మహంకాళి సేవా సమితి ఆధ్వర్యంలో మైత్రి మైదానంలో జరిగిన రావణాసుర దహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి గెలిచిన శాశ్వత సందేశాన్ని మనందరికీ అందిస్తుంది ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందసంపదలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు



# విజయాలను చేకూర్చే విజయ దుర్గమ్మ ఆశీషులు ప్రజలందరిపై ఉండాలి నీలం మధు ముదిరాజ్

తెలంగాణ ప్రజల పెద్దపండుగ విజయదశమి చిట్కుల్ దసరా ఉత్సవాల్లో పాల్గొన్న నీలం ఘనంగా శావ ఉరిగేంపు జమ్మి చెట్టుకు పూజలు ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 03విజయాలను చేకూర్చే విజయ దుర్గమ్మ ఈ విజయదశమి పర్వదినాన ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు గురువారం దసరా పండుగ సందర్భంగా తన స్వగ్రామం పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో జరిగిన దసరా ఉత్సవాల్లో ఆయన గ్రామ ప్రజలతో కలిసి పాల్గొన్నారు ముందుగా వేణుగోపాల స్వామి ఆలయం నుంచి శావ తీసుకొని వెళ్లి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం అందరితో అలయ్ బలాయ్ చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పెద్ద పండుగ దసరా అని ఆ జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు దసరా పండుగ రోజు తీసుకునే అలాయి బలాయి ద్వారా పేద ధనిక తారతమ్యం లేకుండా అందరి మధ్య స్నేహపూర్వక వాతావరణం అలవడుతుందన్నారు దసరా ఉత్సవాలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మట్కా' మాయాజాలం: బతుకులు బలి!

ఆన్‌లైన్ టోకరా, అప్పుల ఊబిలో జనం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్3/ కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో మట్కా జూదం గుట్టుచప్పుడు కాకుండా సాగుతూ వందలాది కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న చిన్న బెల్ట్ షాపులు, పూల దుకాణాలు, కూరగాయల మార్కెట్ వంటి జనసందోహం ఉన్న ప్రాంతాలే మట్కా చీటీల విక్రయ కేంద్రాలుగా మారాయి. పగలూ, రాత్రీ తేడా లేకుండా ఈ అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది.మట్కా వ్యసనం కొత్తగూడెం ప్రజల జీవితాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో ఆడే ఈ నంబర్ల జూదంలో ఇప్పటికే చాలామంది తమ సర్వస్వం కోల్పోయారు.మట్కాలో డబ్బు పోగొట్టుకున్న వారు అప్పుల కోసం ఆస్తులు అమ్ముకోవడం, బంగారం తాకట్టు పెట్టడం వంటి పనులకు పాల్పడుతున్నారు. అప్పులు తీర్చలేక కొంతమంది మోసాలు, దొంగతనాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలవుతున్నారు. ఈ జూదం కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, సమాజంలో నేరాల పెరుగుదలకు ప్రధాన కారణంగా మారుతోంది.గతంలో కుండలో చీటీలు తీసే సంప్రదాయ పద్ధతిలో ఉన్న మట్కా, ప్రస్తుతం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లకు మారింది. రాజధాని, కల్యాణ్, మెయిన్ బజార్, శ్రీదేవి, టైం, మిలన్ వంటి సంస్థల పేరుతో ఈ దందా నడుస్తోంది. మాయగాళ్లు ఆన్‌లైన్ వీడియోల ద్వారా 'రాబోయే నంబర్‌ను ముందే చెబుతామంటూ' అమాయకులను నమ్మించి, వారి నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. దేశంలో ఆన్‌లైన్ గేమింగ్‌పై నియంత్రణలు వస్తున్న నేపథ్యంలో, మట్కా వ్యసనపరులు అంతర్జాతీయ ఆఫ్‌షోర్ బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌ల వైపు మళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మట్కా రహస్యంగా నడుస్తున్న విషయం తెలిసిందే. కొత్తగూడెంలో కూడా పోలీసులు అప్పుడప్పుడు దాడులు నిర్వహించి చీటీలు, నగదు స్వాధీనం చేసుకుని, నిర్వాహకులను అరెస్టు చేస్తున్నారు. అయినప్పటికీ, కొద్ది రోజుల విరామం తర్వాత ఈ దందా మళ్లీ మొదలవుతోంది.స్థానిక ప్రజల ఆరోపణ . జూదాన్ని పూర్తిగా అరికట్టే విషయంలో కఠినమైన, నిరంతర చర్యలు కరువయ్యాయని వారు అభిప్రాయపడుతున్నారు.పోలీస్ మరియు ప్రభుత్వ యంత్రాంగాలు కేవలం అరెస్టులు, దాడులతో సరిపెట్టకుండా, మట్కా నెట్‌వర్క్‌ల మూలాలను ఛేదించి, వారికి సహకరిస్తున్న 'పెద్దల' పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రజలు కోరుకుంటున్నారు .












## దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 03 పటాన్చెరు దసరా పండుగను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని మైత్రి స్టేడియంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద నిర్వహించిన ద్వజారోహన కార్యక్రమంలో పాల్గొని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్నారు అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ 100 శతజయంతి వేడుకలు రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు

గండీడ్ అక్టోబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని దాదాపు 90 మంది స్వయం సేవకులు పూర్తి గణేవేష్ ధరించి గ్రామంలోని వీధుల గుండా పత సంచలన్ రూట్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తర్వాత జరిగిన విజయదశమి ఉత్సవంలో ముఖ్య వక్త గా విచ్చేసిన శ్రీ మాలేల లక్ష్మీకాంత్ రెడ్డి. విభాగ్ ధర్మ జాగరణ ప్రముక్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఈ విజయదశమీ నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఏకైక దేశభక్తి గల సంస్థ అని చెప్పడం జరిగింది. ఈ వంద సంవత్సరాల కాలంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అంచలంచలుగా ఎదుగుతూ శాఖ ద్వారా వ్యక్తి నిర్మాణం క్రమశిక్షణ సేవాభావం అనుశాసనం హిందువుల సంఘటనని ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నదని తెలియజేశారు ఆర్ఎస్ఎస్ కు అనేక సందర్భాల్లో ఆటుపోట్లు ఎన్నో కష్టాలు ఎదురైనప్పటికీ పెను తుఫానుకు ఎదురుడి నిలబడిన చెట్టు లాగా ఈ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెడ్డిపల్లి గ్రామంలో గనవేశ దారన చేసిన స్వయంసేవకులను అభినందించడం జరిగింది అదేవిధంగా గ్రామంలో 1968వ సంవత్సరంలో ప్రారంభమైన శాఖ నేటికీ కొనసాగుతూ గ్రామంలో చాలా మంది స్వయంసేవకులు వివిధ రంగాల్లో పనిచేస్తూ సమాజం కొరకు పనిచేస్తున్న వారిని కొనియాడారు విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయం అని దుర్గామాత తొమ్మిది రోజులపాటు మహిశాసురుడు అనేటటువంటి రాక్షసులతో యుద్ధం చేసి తొమ్మిది రోజుల పాటు యుద్ధం చేసి మహిషాసురుడు అనే రాక్షసుడిని చంపిన తర్వాత 10వ రోజు చేసుకున్న పండుగ విజయదశమిగా అభివర్ణించారు విజయదశమిగా జరుపుకుంటున్నామని తెలియజేశారు అదేవిధంగా ఆర్ఎస్ఎస్ ద్వారా సమాజంలో పంచ పరివర్తన%శీ% రావాలని సామాజిక సమరసత పర్యావరణం కుటుంబ ప్రబోధన్ పౌర విధులు స్వదేశీ ఈ ఐదు విషయాలను ప్రతి ఒక్కరు పాటించి సమాజ వికాసం కొరకు పని చేయాలని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ముఖ్య అతిథిగా గాజుల వెంకట నాగేంద్ర ప్రసాద్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్, స్వయం ప్రకాష్, గాజుల గోపాల్, పల్లె మహిపాల్ రెడ్డి, పల్లె జనార్దన్ రెడ్డి,శ్రీనివాసులు, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున విజయదశమి ఉత్సవ%శీ% లో పాల్గొన్నారు





## ఆటపాటలతో, డ్యాన్సులతో
### అలరించిన శంషాబాద్ కాంగ్రెస్ నేతలు

దసరా పండుగ సంబరాల్లో గడ్డం శేఖర్ యాదవ్ మిత్రబృందం సందడిశంషాబాద్. ప్రజా గొంతుక శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామం, అల్లికలు తండా, షాపూర్ తండా, మదనపల్లి కొత్త తండా, పెద్ద తుప్పర తండాల్లో దసరా పండుగ సందడి కాసింది. గిరిజన నాయకుల ఆహ్వానం మేరకు తుల్జాపూర్ భవాని మాత పూజా కార్యక్రమాల్లో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.తండాలోని ప్రజలతో కలిసి పూజల్లో పాల్గొని, ఆటపాటలతో, డ్యాన్సులతో దసరా పండుగ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, కొత్త తండా సర్పంచ్ దేవా నాయక్, ఉపసర్పంచ్ నాయక్ రవి నాయక్, సర్పంచి రాముల నాయక్, ఉపసర్పంచ్ సాత్విక్ నాయక్, ప్రసాద్ నాయక్, అనిల్ నాయక్, శంకర్ నాయక్, గౌస్, నజీర్ భాయ్, కుమార్ యాదవ్, రమేష్, ప్రవీణ్, సంజు, బబ్లు, శ్రీనాథ్, శివ యాదవ్, ప్రభు చారి, ఇమ్రాన్, అభిషేక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు



చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చౌటుప్పల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ విచ్చేసి దుర్గామాత అమ్మవారికి ఘనంగా పూజలు చేశారు అనంతరం రావణ దహనం జరిపారు.సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దసరా ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఒకరికొకరు కలుసుకొని అలాయ్ బలాయ్ చేసుకుని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారుఅందర్నీ ఒకచోట కలపడం బాగుందని సిఐ అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంశెట్టి చంద్రశేఖర్ గుప్తా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం ఒడుగు మల్లేష్ గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి మొగుదాల రమేష్ గౌడ్ చౌటుప్పల్ ఎస్ఐలు యాదగిరి అజయ్ భార్గవ్ మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచి కంటి భాస్కర్ గుప్త సోమవారపు సత్తయ్య గుప్తా దాచేపల్లి శ్రీనివాస్ నాంపల్లి శ్రీనివాస్ తడకమళ్ళ శ్రీనివాస్ నీలా రమేష్ నాంపల్లి రమేష్ సింగర్ కొండ శీను సముద్రాల శీనువాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన..

బి ఆర్ ఎస్ నాయకులు ప్రజాగొంతుక//నర్సాపూర్//హత్నూర//అక్టోబర్ 03//ఎమ్మెల్యే సునీతా రెడ్డి కి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ నాయకులు శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర,నర్సాపూర్,శివం పేట మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు గోమారం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆమెను కలసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో హత్నూర మండలానికి చెందిన మాజీ ఎంపీ పి పి వావిలాల నర్సింలు,శ్రీకాంత్,శివ శంకర్ రావు,కృష్ణ గౌడ్,శివం పేట మండలానికి చెందిన హరి కృష్ణ,రమణ గౌడ్,నాగేశ్వర్ రావు,తదితరులు ఉన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం04అక్టోబర్2025

# దుర్గామతను దర్శించుకున్న రఘునందన్ రావు....



మనోహరాబాద్ 03అక్టోబర్(ప్రజా గొంతుక) దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు దర్శించుకున్నారు.వారి వెంట భారతీయ జనత పార్టీ మండల నాయకులు రాగా,వారిని అర్చకులు రాముశర్మ సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేసి,శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,శాంతి, సౌభాగ్యం,సుఖసంతోషాలతో ప్రజలు జీవించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల పోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్,బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వెల్దాస్ రాధా మల్లేష్,నాయకులు పాగాలా అజయ్,కుమ్మరి నాగరాజు,సింగం శ్రీకాంత్,అరికల బాలకృష్ణ,దుర్గామాత దీక్షను స్వీకరించిన మాతలు,భక్తులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంపు...నోముల యాదగిరి.




ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్,ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 6 వరకు గడువు ఉందని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల, కోపోప్లు, నడికూడలో గ్రామాలలో కర పత్రాలను పంచుతూ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సంవత్సరం నుంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.14 సంవత్సరాల వయస్సు పైబడిన వారు, వివిధ కారణాల వలన చదువును మధ్యలో మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సందేహాలు ఏమైనా వుంటే ఈ కింది 96408 59620,79933 54861 నెంబర్లను సంప్రందించాలని అన్నారు

# అచ్చంపేటలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో శమీ పూజ ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శమీ పూజను ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు వనం పర్వతాలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మలు ఆడుతూ పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళా సంఘం అధ్యక్షులు దాస పత్రి శకుంతల, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, వేణు, నారాయణ, నరసింహ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధురాలుకు కౌన్సిలింగ్ చేసి , భరోసా కల్పించిన గోదావరిఖని 1 టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి.




ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని/రిపోర్టర్ నూక రాందాసు ఆత్మ హత్య చేసుకోవడానికి వెళ్తున్న వృద్ధురాలుకు కౌన్సిలింగ్ చేసి మేమున్నాం అని భరోసా కల్పించిన గోదావరిఖని 1 టౌన్సీఐ ఇంద్రసేనారెడ్డి.గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ చెందిన వృద్ధురాలు శు క్రవారం రోజున తన పిల్లలు పట్టించుకోవడం లేదని వాళ్లకు నేను భారంగా ఉండటం ఎందుకు అని మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణహించుకొని ఆటో ఎక్కి డ్రైవర్ కి గోదావరి నది వద్దకు వెళ్ళాలి నేను చనిపోతా అని తెలపగ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకురాగా రిసెప్షన్ సిబ్బంది వృద్ధురాలు ను ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి కి కల్పించగా సీఐ వృద్ధురాలుకు నీకు మేము ఉన్నాం, నీ పిల్లలు పట్టించుకోకపోయినా మాతో ఉంచుకుంటాం, చనిపోవడం సమస్య కాదు అని చెప్పి విఠల్ నగర్ ప్రాంతం లోని ఒక ప్రజా ప్రతినిధి మాట్లాడి వాళ్ళ ఇల్లు, కుటుంబం సభ్యుల వివరాలు తెలుసుకొని ఎస్ఐ అనూష ను బ్లూ క్లోట్స్ సిబ్బందిని పంపించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.



# దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ దాసరి మనోహర్ రెడ్డి .

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి మండలం లోని భోజన్నపేట,చీకురై గ్రామంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,దేవీ శరన్నవరాత్రులు అత్యంత పవిత్రమైనవని, ఈ ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.సకల శుభాలు కలగాలని, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ జగన్మాతను ప్రార్థించినట్లు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, లోకకళ్యాణాన్ని కాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ , జక్కుల శ్రీకాంత్, పెంచాల శ్రావణ్, త్రినేష్, గుర్రాల అనిల్, శంకర్ శ్రీకాంత్, ఈర్ల తిరుపతి, తనుగుల రాజు , శంకరి రాయమల్లు, బాలసాని నరేష్, ఆవుల సంతోష్, చొప్పరి శ్రీకాంత్, బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టీజిఐడిసి. చైర్మన్ మువ్వ విజయ్ .మాజీ ఎమ్మెల్యే సండ్ర :



సత్తుపల్లి అక్టోబర్ 3, ప్రజా గొంతుక న్యూస్ :ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామం లో మోరంపూడి ప్రసాద్ ప్రమీల రాణి నూతన గృహప్రవేశనికి విచ్చేసిన, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కుంకుమతో అడుగుపెట్టడం వంటి ఆచారాలను పాటిస్తూ కొత్త ఇంట్లోకి ప్రవేశిస్తారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులకు విందు ఏర్పాటు చేస్తారు. గృహప్రవేశ సామాగ్రి. కొబ్బరి కాయలు, పండ్లు, పువ్వులు, కొబ్బరిబొండాలు, మామిడి ఆకులు, గరిక వంటివి పూజకు సిద్ధం చేసుకోవాలి. గృహప్రవేశం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, కొత్త జీవితానికి స్వాగతం పలుకుతూ, శ్రేయస్సును ఆహ్వానించే ఒక పవిత్రమైన ప్రక్రియ. ఈ ఆచారం తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని, దీని ప్రాముఖ్యతను తెలుసుకొని చేయాలని తెలియజేశారు. నూతన గృహప్రవేశ,ఈ కార్యక్రమంలో మొరంపూడి ప్రభాకర్, చల్లగుల్ల నరసింహారావు, మదర్ థేరిసా కాలేజ్ చైర్మన్ సాంబశివరావు, మట్టా ప్రసాద్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డ శంకర్రావు, హరికృష్ణ రెడ్డి, కుసంపూడి మహేష్ . గ్రామస్తులు వెంపాటి సతీష్ శివ. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# గుంతల రోడ్డుతో విద్యార్థులప్రాణాలకుముప్పు



శంషాబాద్%-%మామిడిపల్లి రహదారి దుస్థితి తీవ్రం ప్రజా పక్షం. రాజేంద్ర నగర్శంషాబాద్%-%మామిడిపల్లి ధర్మగిరి రోడ్డులో వర్షాల కారణంగా రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నది. ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ సమీప ప్రాంతంలో రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోవడం వల్ల ప్రతిరోజు స్కూల్కి పిల్లలను తీసుకెళ్తున్న తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుతున్నారు.విద్యార్థులను తీసుకువెళ్తున్న ఆటోలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. అనేక సందర్భాల్లో చిన్నపిల్లలు వాహనాలపై నుంచి జారి పడటం వల్ల గాయపడ్డ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితి స్థానిక ప్రజల్లో ఆందోళనను పెంచింది.ప్రజలు చెబుతున్నట్లుగా, విద్యార్థులు, తల్లిదండ్రులు రోజూ ఈ రహదారిపై ప్రయాణించాల్సి రావడం వల్ల చిన్నపాటి ప్రమాదాలు కాకుండా, పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు.దీనివల్ల శంషాబాద్ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు..

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలోని డిప్లనాయక్ తాండ వాసి జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్ విజయదశమిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లతో కలిసి మర్యాద పూర్వకంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ విదంగా చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.

# ఆదిమహావిష్ణు స్వామికి ఏకాదశి ప్రత్యేక పూజలు



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం పరిదిలోని శ్రీ ఆదిమహావిష్ణు దేవస్థానం లో శుక్రవారం రోజున శ్రీ ఆదిమహావిష్ణు స్వామికి ఏకాదశి సందర్భంగా అభిషేకాలు,ప్రత్యేక పూజలు మరియు సుదర్శన నారసింహ హోమాలు వేదపండితులచే నిర్వహించడం జరిగిందని దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి తెలియజేశారు.వారు మాట్లాడుతూ ప్రతి నెల ప్రతి ఏకాదశి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిసెకము, హోమాల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.హోమము కార్యక్రమములో పాల్గొనాలనుకునే వారు ముందుగా తమరి పేరు నమోదు చేసుకోగలరని తెలియజేశారు.అదే విదంగా దేవాలయం ప్రక్కనే ఉన్న దేవలమ్మ చెరువు 3 సంవత్సరాల తరువాత నిండి అలుగు పోసిన సందర్భంగా చెరువు వద్ద గంగమ్మ తల్లికి గంగా హారతి,గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.హోమం కార్యక్రమంలో ఒరుగంటి ధనరాజ్ దంపతులు, నరేష్ దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్,కోశాధికారి కోయిగూర బాబు,జంగం శ్రీనివాస్ రెడ్డి,వరకాంతం రామకృష్ణా రెడ్డి,పూజారులు సంతోష్,చరణ్ మాదవులు, హరి, కానుగు జంగయ్య,జంగం రవీందర్ రెడ్డి,సిలివేరు లింగస్వామి కుంటి యాదయ్య వరకాంతం సావిత్రమ్మ,ఓరుగంటి కళమ్మ,జంగం రజిత,లక్ష్మమ్మ కానుగు జానమ్మ,సిలివేరు జయమ్మ,పినింటి గీత,కమిటీ సభ్యులు,దేవాలయ అభివృద్ధకి సహకరించిన దాతలు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.మొక్కిన మొక్కులను చెల్లించుకున్న భక్తులు.అనంతరం భక్తులకు అన్నప్రాసదాములు అందజేశారు.



# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామా%శీ% స్థానిక ఎస్సీ కాలనీ కి చెందిన దర్శి పాపారావు రాజేశ్వరి దంపతుల పెద్ద కుమార్తె శ్రావ్యశ్రీ ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాలలో ఎం బి బి ఎస్ లో ఫ్రీ సీటు సంపాదించినందుకు గాను అలాగే చిన్న కుమార్తె సౌమ్యశ్రీ కి ఓనీల వేడుక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి పెద్ద పాపను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసి చిరంజీవులు ఇద్దరిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మాజీ ఎంపీటీసీ బొగ్గుల జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు గ్రామ నాయకులు ఓబుల లక్ష్మారెడ్డి దర్శి కిరణ్ కుమార్ వెంకట్రావు దర్శి కృష్ణ భూక్యా రాంబాబు వివిధ హోదాలలో ఉన్న గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# ఘనంగా గాంధీ జయంతి..

సద్దలోని పల్లి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో నిన్న ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ గారు భారతదేశానికి స్వాతంత్రం రావడానికి బ్రిటిష్ వారితో ఎన్నో ఉద్యమాలు చేపట్టి సహాయ నిరాకరణ ఉద్యమం,శాసన ఉల్లంఘన ఉద్యమం, ఇటువంటి ఉద్యమాలు ఎన్నో.. ఉద్యమాలు నడిపి ఆయన సత్యం అహింస మార్గంలో నడిచాడు అని అన్నారు. గ్రామ కార్మికుడు భీమన్న, రామ తిమ్మయ్య, ఊర బాయి రామన్న, శివన్న, డీలర్ వెంకటేష్, కోతి పెద్ద వెంకటన్న తదితరులు ఉన్నారు.



# ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 3) ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అబ్రియాతండాలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గిరిజన తండాకు చెందిన లునావత్ చందర్(36) వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు.గురువారం ఉదయం చేపలు పట్టేందుకు పాతలింగాయిపల్లి శివారులో ఉన్న పెద్ద చెరువు వద్దకు వెళ్లి చేపల కోసం వల వేసి ఇంటికి వచ్చాడు.మళ్లీ సాయంత్రం చెరువు వద్దకు వెళ్లి వలలో చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు.అక్కడే ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.చెరువులో గాలించగా ఆచూకీ లభించలేదు.అప్పటికే రాత్రి కావడంతో శుక్రవారం గాలించగా మృతదేహం లభ్యమైంది.మృతుడి భార్య బుజ్జీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# స్వామి వివేకానంద నూతన కార్యవర్గం ఎన్నిక

గండీడ్ అక్టోబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వెన్న చేడ్ గ్రామంలో స్వామి వివేకానంద యువజన సంఘ సభ్యులు అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఎం మహేందర్. ఉపాధ్యక్షులు వరుణ్ గౌడ్. ప్రధాన కార్యదర్శి చల్ల వీరేంద్ర, ఉప కార్యదర్శి ఎం శ్రీనివాస్, కోశాధికారిగా రాఘవేందర్ రెడ్డి, సంఘం సభ్యులు రామకృష్ణ గౌడ్, ఎలుగరిప్రవీణ్ కుమార్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా కోడూరు ఎల్లయ్య గౌడ్, నరేందర్, బాల్ రాజ్ , నవీన్ కుమార్, గార్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సంఘం సభ్యులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు



# 5న- ఆత్మీయ సమ్మేళనానికి గురువు గార్లకు ఆహ్వానం...

– మల్దకల్ జడ్పీహెచ్ఎస్ 2001- 2002 బ్యాచ్... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని 5న జరగ బోయే స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ మల్దకల్ స్కూల్లో 2001 -2002 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు, పూర్వం చదువు నేర్పిన గురువు గార్లకు ఆహ్వాన పత్రికలు నేడు ఇవ్వడం జరిగింది. అలాగే మా.. మిత్రులకు%ఙ% మిత్రురాళ్లకు అందరికీ పేరు పేరునా ప్రతి ఒకరికి 5న..జర గబోయే సమ్మే ళనానికి అందరూ రావాల్సిందిగా ఆహ్వానం, మరియు ఆహ్వాన పత్రిక కార్యక్రమంలో, మల్దకల్ వెంకట్, తాటికుంట వెంకట రాములు, మల్దకల్ నరసింహులు, శేషంపల్లి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# సకినవీడు లో అమ్మమ్మను హత్య చేసిన మనవడు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన మధిర రూరల్ సి ఐ మధు.. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండల పరిధిలోని సకినివీడు గ్రామంలో అమ్మమ్మను మనవడు హత్య చేశాడు. సకినివీడు గ్రామానికి చెందిన శాఖమూరి పద్మ (60) నిద్రిస్తున్న సమయంలో మనవడు శాఖమూరి చీరాల సాయి హతమార్చినట్లు సమాచారం.సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన మధిర రూరల్ సిఐ మధు ఎర్రుపాలెం ఎస్సై రమేష్. గంజాయి మత్తులో ఈ హత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు..గ్రామంలో కొందరు యువకులు గంజాయిని విచ్చలవిడిగా సేవిస్తున్నారని ఇటువంటి వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# ఆర్థిక ఇబ్బందుల వలన రాపల్లి వాసి మృతి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపేల్లి హరీష్ తండ్రి రాజయ్య ,వయస్సు 34 సం. అనునతను ఆర్థిక ఇబ్బందుల వలన మనస్తాపం కు గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య కల్లేపేల్లి గౌతమి ఇచ్చిన పిర్యాదు మేరకు, ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి , దర్యాప్తు చేపట్టానైనది.



# ఘనంగా ఓణీల వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం వంగవీడు గ్రామా%శీ% స్థానిక ఎస్సీ కాలనీ కి చెందిన దర్శి పాపారావు రాజేశ్వరి దంపతుల పెద్ద కుమార్తె శ్రావ్యశ్రీ ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాలలో ఎం బి బి ఎస్ లో ఫ్రీ సీటు సంపాదించినందుకు గాను అలాగే చిన్న కుమార్తె సౌమ్యశ్రీ కి ఓనీల వేడుక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు విచ్చేసి పెద్ద పాపను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసి చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మూడ్ ప్రియాంక వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి-వీరారెడ్డి ఉప సర్పంచ్ దర్శి మురళి మదిర నియోజకవర్గ యువజన విభాగ నాయకులు కోనా నరేందర్ రెడ్డి వంగవీటి గ్రామ మాజీ వార్డ్ మెంబర్ మోదుగు అరుణ సంపత్ వివిధ హెూదాలలో ఉన్న గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



# ఉప్పల్లో ఘనంగా దసరా ఉత్సవాలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

ఉప్పల్ మినీ స్టేడియం లో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే దసరా ఉత్సవాలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి దసరా ఉత్సవాలను సందర్భంగా రావణ దహన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ చెడు తర్వాత విజయం సాధించినట్లుగా మీకు కూడా ప్రతి ఒక్కరికి మీ జీవితాల్లో మీరు అనుకున్న పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నేత నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్లో మందమల్ల పరమేశ్వర్ రెడ్డి గారి సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపించడం జరిగినది రానున్న రోజుల్లో మహేష్ కుమార్ గౌడ్ మందమల్ల పరిదీశ్వర్ రెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్లో మీరు అనుకున్న విధములో కాకుండా ఒక విజన్ తో ముందుకు తీసుకపోవడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళలు పెద్దలు రవణ దవన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది




## కొప్పునూరు గ్రామంలో మాదిగ ఉద్యోగులు.

# విద్యావంతులు అశోక విజయదశమి

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, అక్టోబర్ 03:చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో మాదిగ జాగృతి సంఘం ప్రతినిధులు విద్యావంతుల ఆద్వర్యంలో అశోక విజయదశమి పండుగ ఘణంగా నిర్వహించడం జరిగింది. మహనీయులకు పులాభిషేకం ,ధీపారాధన చేయడం జరిగింది. మహనీయుల మార్గంలో స్వధర్మం ఆచరించి రాజ్యం సాధించుకోవాలని ఉద్యోగులు పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ టీచర్ చిన్న స్వామి , మంచి మార్కులు పొందిన విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదిగఉద్యోగులుఎస్.శ్రీనివాస్(మేడ్చల్ జిల్లా ఎం జె ఎస్. నాయకులు) , చంద్రశేఖర్, వెంకటస్వామి , బాలఫీర్, నరసింహ స్వామి , చిన్న స్వామి , విజయ్ ఆవిష్కర్ , రమణ, కృష్ణ.గ్రామ నాయకులు రామకృష్ణ ,టి. నరసింహ, కురుమూర్తి , టి.కురుమయ్య , బాను ,సాయికుమార్ , నాని గోపాల్ , చిన్న బిచ్చన్న ,గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.




# ప్రజల విజయమే మా విజయం. సిఐ గోవింద్ రెడ్డి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి విజయదశమి పండుగ సందర్భంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్లో గౌరవ సిఐ ఆర్.గోవిందా రెడ్డి అధ్యక్షతన ఘనంగా ఆయుధపూజ నిర్వహించడం జరిగినది. గోవిందరెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు .అనంతరం సీఐ గోవిందరెడ్డి చెడుపై విజయం సాధించినట్లుగానే సైబర్ నేరల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అలాగే సమాజంలో ఉండే ప్రతి ఒక్క వ్యక్తి ప్రజలు చెడు సావాసాలు వదిలేసి మీరు అనుకున్న విజయాలను సాధించాలని తద్వారా మీ కుటుంబానికి, సమాజానికి ,దేశానికి మంచి పేరు తీసుకోరావాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే నాతోటి పనిచేసేటువంటి సిబ్బంది అందరూ కూడా మీ జీవితంలో మీరు అనుకున్న ఉన్నతి సాధించాలి అలాగే మీరు జీవితంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాను.మీ అందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని నిత్యం మీ ఉన్నతి కోసం సహకరించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సైలు కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది





# వృత్తిదారులపై కవిత

అంశం . వృత్తి
కవిత శీర్షిక(4)- వృత్తిదారుల మనోవేదన

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (ప్రజా గొంతుక):

వృత్తిదారులు వృత్తిని నమ్ముకున్న మానవీయ ధీరులు వృత్తే దైవంగా
భావించి.. దేశానికే సంపద సృష్టిచే కర్తలు ప్రతి వృత్తిదారుడు
సమాజానికి దిక్సూచి.. నేడు వృత్తులన్ని
ప్రభుత్వ, రాజకీయ పార్టీల ముసుగుల్లో కీలు బొమ్మలాట లాడుతూ
స్వార్థం అనే ముసుగు తొడుక్కొని వృత్తులన్నీ కార్పోరేట్ల
మాయాజాలంలోపడి నాటి వృత్తి వైభవం కాల గర్భంలో కలిసిపాయే
పరిరక్షించాల్సిన పాలకులే రాబందులై వృత్తులు నిర్వహించే వారి ఆశలు
, ఆశయాలు అడియాసలాయే బడుగు బలహీన వర్గాలు వికాసం
ఎక్కడ???
కవితా రచన :బంట్రోతు రామాంజనేయులు ఎం ఏ,ఎంఏ,బి.ఎడ్,-
సద్దలోనిపల్లి గ్రామం, మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా,.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం04అక్టోబర్2025

### ఏఎస్ఐ నారాయణ గౌడ్ ఎస్ఐగా పదోన్నతి పొందిన

# సందర్భంగా అభినందనలు తెలియజేసిన సీఐ గోవింద్ రెడ్డి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడిపల్లి మండలం మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కొన్ని సంవత్సరాలుగాఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కే నారాయణ గౌడ్ ఇటీవల రాచకొండ సిపి ప్రకటించిన ప్రమోషన్లలో ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. నారాయణ గౌడ్ ఎస్ఐగా పదోన్నతి పై స్పందిస్తూ మేడిపల్లి సిఐ ఆర్ గోవిందరెడ్డి పదోన్నతి పొందిన నారాయణ గౌడ్ అభినందించి సత్కరించడం జరిగినది. సిఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ పదోన్నతి పొందడం అంటే ప్రజలకు ఇంకా దగ్గరగా చేరు అవుతున్నామని వారికి నిష్కల్మషంగా సేవ చేస్తూ వారి మనలని పొందాలని రానున్న రోజుల్లో గొప్ప గొప్ప పదవుల్లో పొంది ఎక్కువమంది ప్రజలలా పొందాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి తో పాటు ఎస్ఐలు , సిబ్బంది నారాయణ గౌడ్ గారిని అభినందించడం జరిగినది.



# పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక

ప్రజాగొంతుక/ హైదరాబాద్ /అక్టోబర్/3 పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిద్యం వహిస్తారు.ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.







### జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి

# పాండురంగా రెడ్డి నియామకం.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 3:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలానికి చెందిన కప్పటి పాండురంగారెడ్డికీ దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర జాగృతి అధినేత్రి అధ్యక్షురాలు శ్రీమతి కవిత రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి పాండు రంగా రెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ,,జాగృతి యొక్క లక్ష్యం సామాజిక తెలంగాణను సాధించడం,ముఖ్యంగా సామాజిక న్యాయం,సమానత్వం,అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని పెంపొందించడం.రాష్ట్రంలో సామాజిక,ఆర్థిక అసమానతలను తగ్గించి,అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయే వ్యవస్థను నిర్మించడం జాగ్రత్తి యొక్క లక్ష్యమని తెలంగాణ సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని,ఇప్పుడు సామాజిక తెలంగాణ కోసం పని చేయాలని ఈ సందర్భంగా ఉద్యమకారుడు పాండురంగా రెడ్డిని ఉద్దేశించి అన్నారు.అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ,,, ఆత్మ గౌరవంతో కూడిన తెలంగాణ కొసం అదినేత్రి కవితమ్మ అదేశించిన విదంగా రాష్ట్రంలో పేదల వైపు వుండి పోరాటం చేస్తూ సామాజిక తెలంగాణ ఏరాటే లక్ష్యంగా అధినేత్రి అదేశం మేరకు క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు...

# తుపత్రాల గ్రామంలో జన్మదిన వేడుకలు హాజరైన....

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు.. బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీలోని తుపత్రాల గ్రామంలో ఆత్మీయ మిత్రుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తులసి గౌడ్ గారి కుమారుడి జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారి గగన్ గౌడ్ ను ఆశీర్వదించారు








### దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న

# మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 3) మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని కొడపాక, సీతానగర్ గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దుర్గామాత నిమజ్జనం శోభాయాత్రలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మండల నాయకులతో కలసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహిళతో కలసి కోలాటం ఆడి సందడి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దుర్గామాత శోభయాత్ర పాల్గొన్నడం సంతోషంగా ఉంది అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ లు సంగప్ప,సంజీవ రెడ్డి,బద్రి మల్లేశం వెంకట్ రాములు, నాయకులు కాశినాథ్ రావు,బెజగం శంకర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, భూషణం, చారి , భాషప్ప,కృష్ణ, సాయి వర్ధన్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి, దసరా పండుగఉత్సవాలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం గాంధీ జయంతి, విజయదశమి పండుగలను ఏకకాలంలో నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో మొదటగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గాంధీజీ సత్యం, అహింస మార్గాలను అనుసరించి దేశ స్వాతంత్ర్యం సాధించారని, ప్రతి ఒక్కరూ గాంధీ మార్గదర్శకత్వంలో నడిస్తే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. యువత ప్రత్యేకంగా గాంధీ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, అబద్ధం, హింస, కుల మత విభజనలను దూరం చేయాలని సూచించారు. తదుపరి విజయదశమి పండుగ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాహనాలపై పూజలు నిర్వహించారు. వాహనాలపై నిమ్మకాయలు ఉంచి, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ,, దసరా పండుగను ప్రజలంతా సమైక్యంగా జరుపుకోవాలని, కుల, మత, రాజకీయ భేదాలను పక్కన పెట్టి శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.








# కాంగ్రెస్ పార్టీ గొప్ప మహానేతను కోల్పోయింది

ఆకుల ఇంద్రసేనారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ చౌటుప్పల్ చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప మహానేతను కోల్పోయిందని చౌటుప్పల్ ఏఎంసి వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి అన్నారు,శుక్రవారం రోజు అంబులెన్స్ లో హైదరాబాద్ నుండి సూర్యాపేటకు తీసుకు వెళ్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థీవ దేహానికి చౌటుప్పల్ పట్టణం బస్టాండ్ వద్ద ఆపి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిడం జరిగింది,ఈ సందర్భంగా గతంలో మైనింగ్ ఓడరేవుల మంత్రిగా, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఐటీ శాఖ మంత్రి గా బాధ్యత లు నిర్వహించారని ఉమ్మడి నల్లగొండ జిల్లా,తెలంగాణ లో ఒక గొప్ప నాయకున్ని కోల్పోయామని, దామన్న శకం ముగిసిందనీ ఆయన సేవలు ,పోరాటాలను ఇంద్రసేనా రెడ్డి కొనియాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా పిషరిస్ సొసైటి అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం,షాది ఖానా చైర్మన్ కరీం, నాయకులు నల్ల నరసింహ,చెరుకు లింగస్వామి,ఎస్ కే జానీ బాబు,పెద్దగొని రమేష్, తోరూపునూరి శ్రీకాంత్, కళ్ళెం దయాకర్ రెడ్డి, మాదని గోపాల్, బోరెం వెంకట్ రెడ్డి, ఉదరి యాదయ్య, గోపనబోయిన మహేష్, భగవంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు,



# విజయదశమి శామి పూజలో ఎమ్మెల్యే విజయరమణారావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు గురువారం రోజున తన స్వగ్రామమైన ఓదెల మండలంలోని రూపునారాయణపేట గ్రామంలో విజయదశమి మహోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా గ్రామస్థులతో కలిసి ఘనంగా నిర్వహించిన షమీ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "చెడు ఎంత ప్రభావవంతమైనప్పటికీ చివరికి మంచే గెలుస్తుంది. మన జీవితాల్లో ఎదురయ్యే అడ్డంకులు, కష్టాలను జయించడానికి ధైర్యం, పట్టుదల, సామర్థ్యం మన అందరిలో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను'' అన్నారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, ఆనందం, సుఖసంతోషాలు నింపాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రజలు కలిసికట్టుగా ఉంటే ఏ సమస్యనైనా అధిగమించవచ్చని, చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమైన ఈ పండుగను ప్రతి ఒక్కరు ఆచరించాలని సూచించారు. గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేతో కలిసి శామి పూజలో పాల్గొని విజయదశమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.





# జమ్మి చెట్టుకు పూజలు చేసిన గుండేటి ఐలయ్య

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో పెద్దపల్లి జిల్లా మార్కెట్ మాజీ చైర్మన్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టుకు పూజ చేశారు.ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమిని జరుపుకుంటామన్నారు. ఆనాడు పాండవులు జమ్మి చెట్టు దగ్గర అ యుద పూజ చేసుకొని యుద్ధంలో విజయం సాధించారు.ఈరోజు దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమ నాయకులు జమ్మి చెట్టు దగ్గర పూజ చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండేడి ఐలయ్య యాదవ్ ఆర్ఎంపి పి.ఎం.పి విభాగం ఉద్యమకారుల పురం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ నాయకులు పలకల నరసింహారెడ్డి కందుల అశోక్ పటేల్ బూరుగుపల్లి పుల్లారెడ్డి ఉడత రాజయ్య వేల్పుల కుమార్ గుండేటి మహేష్ తదితరులు పూజలో పాల్గొన్నారు.



# భూమి ఒక్క సెకను ఆగితే ప్రళయమే: శాస్త్రవేత్తల హెచ్చరిక..!!

ప్రజా గొంతుక డెస్క్ (అక్టోబర్ 3 ):మన విశ్వంలో జీవజాలానికి అనువైన ఏకైక గ్రహం భూమి. భూమి 23.5 డిగ్రీలు వంగి తన అక్షం చుట్టూ తిరుగుతూ, గంటకు దాదాపు 1600 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోంది. ఒకవేళ భూమి ఒక్క సెకను పాటు ఆగితే, దానిపై ఉన్న ప్రతిదీ తూర్పు వైపు విసిరేయబడుతుంది. వాతావరణం,మహా సముద్రాలు విధ్వంసం సృష్టిస్తాయి. భారీ భూకంపాలు, సునామీలు సంభవిస్తాయి. ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నీల్ డిగ్రాస్సే టైసన్ ప్రకారం, ఇది భూమిపై ఉన్న ప్రతి ఒక్కరినీ చంపేస్తుందని హెచ్చరించారు..!!



# రంగారెడ్డికి ఘన నివాళులు అర్పించిన

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

ప్రజాగొంతుక//నర్సాపూర్//కౌడిపల్లి//అక్టోబర్03// మండల కేంద్రం కౌడిపల్లి లో మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి సోదరుడు రంగారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో రంగా రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంత్ రావు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి.అనంతరం నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు

# సురభి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.వెంకటరెడ్డికి...

మారబోయిన రవి యాదవ్ శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 03 (ప్రజాగొంతుక) : సురభి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఆర్.వెంకటరెడ్డి ఎన్నికైన సందర్భంగా శుక్రవారం మారబోయిన రవి యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా రవి యాదవ్ మాట్లాడుతూ "సంఘం సూచిస్తున్న సేవా భావన, కళాకారుల సంక్షేమానికి మీరు చూపే అంకితభావం ప్రాథమికంగా ఎంతో ప్రోత్సాహకరం. ఆర్. వెంకట్ రెడ్డి నాయకత్వంలో



సురభి కాలనీ సంక్షేమ సంఘం కొత్త ఊపుకి, కళా రంగ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకట చారి, గడ్డం శ్రీనివాస్, వాకిటి శంకర్, కొండకల్ శ్రీనివాస్, జంగయ్య, నవీన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వెంకట్, సజుభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దసరా వేడుకలు..

పాల్గొన్న కార్పొరేటర్ రాగం శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 03 (ప్రజాగొంతుక) : విజయ దశమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాలను శ్రీ కన్నేపల్లి రామచంద్ర మూర్తి గురువు ఆశీస్సులతో ముఖ్య అతిథులుగా విచ్చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. రావణ దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడిని దహనం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లు హాజరై యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, రామాలయం ఆలయ కమిటీ సభ్యులు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కొండాపూర్ ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 03 (ప్రజాగొంతుక) : కొండాపూర్ ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిషాసురమర్ధిని శ్రీ కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,



భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలు, మంత్రోచ్చారణల మధ్య దేవి ప్రతిష్టాపన శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు పోలిస్ స్టేషన్ లో విజయదశమి వేడుకలు.

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్.ఐ షేక్ మహబూబ్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:03:: మద్దూరు న్యూస్:: మద్దూరు మండలం, పోలీస్ స్టేషన్ లో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎస్.ఐ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో స్టేషన్ లోని ఆయుధాలకు గ్రామ అర్చకులు పానిగంటి తిరుపతితో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ



మాట్లాడుతూ, విజయదశమి పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలను కాపాడటానికి ఎస్.ఐ ఆదేశించగా, ఆదేశం ప్రకారం వెంటనే పోలీస్ సిబ్బంది అట్టి వృత్తిలో నిమగ్నం కాగా, ప్రతీ గ్రామంలో విజయదశమి వేడుకలు శాంతియుతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, మరియు ఆంజనేయులు, దిలీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐలయ్య మృతదేహానికి నివాళు లర్పించిన ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన గుండెబోయిన ఐలయ్య యాదవ్ రాత్రి అకస్మాత్ గా మృతి చెందారు,ఆయన మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, నాయకులు గుండెబోయిన ఐలయ్య యాదవ్, గోపన బోయిన జంగయ్య యాదవ్, ఎరుకల యాదయ్య గౌడ్, లాలయ్యగౌడ్, ఉడుత నరసింహ యాదవ్, వర్ధం నరసింహ యాదవ్, నారగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

వెంకటాపురం అక్టోబర్ (3) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల, కేంద్రంలో రేపు అనగా శనివారం తేది 04/10/2025న వెంకటాపురం మండలంలోని ఉన్నటువంటి అన్ని పంచాయితీల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం. వెంకటాపురం సొసైటీ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10:30 గంటలకు నిర్వహించబడును.కావున వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు హాజరు



కావలసిందిగా వెంకటాపురం మండల అధ్యక్షుడు, సయ్యద్ హుస్సేన్,పత్రికా ప్రకటన చేశారు. దీనిలో అంశాలు రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ,మరియు,జడ్పిటిసి, ఎన్నికలలో అభ్యర్థుల వారి విజయాన్ని సాధించేందుకు పార్టీ వ్యూహ రచన ఆశావాహుల అభిప్రాయ సేకరణ దిశా నిర్దేశం వంటి అంశాలు ప్రధాన చర్చగా ఉండనున్నాయి అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు తప్పని సరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని సయ్యద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు దిశా నిర్దేశం చేశారు.

# ఓదెల ప్రెస్ క్లబ్ లో గాంధీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 2 గురువారం ఓదెల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పని సుదర్శన ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో గాంధీ జయంతి ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు




సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గంతో భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన జాతిపిత గాంధీజీ అని కొనియాడారు అనంతరం మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల వీరేశం, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, రవీంద్ర చారి.ఉన్నారు.

# ఘనంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ పెండ్లి రోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లయన్స్ క్లబ్ సబ్యులు నాతి సవిందర్ పెండ్లి రోజు వేడుకలు లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా పుచ్చకాయ కట్ చేశారు. పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన అధ్యక్షులు చేర్యాల వేణుగోపాల్, సెక్రటరీ రేశం రాజు, బ్రహ్మదేవర మధు కుమార్, సముద్రాల మనోహర్ బాబు, నీలా శ్రీనువాసు, సింగిరికొండ సుకుమార్, ఏపూరి శ్రవణ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఉన్నం సత్యనారాయణ, విడెం శ్రీనివాస్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని ప్రాణాపాయం నుంచి కాపాడిన గోదావరిఖని పోలీసులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విఠల్ నగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు శుక్రవారం ఉదయం మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకి ప్రాణాలు తీసుకోవాలని




నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఆటో ఎక్కి డ్రైవర్‌కు తాను చనిపోవాలని, నది వద్దకు తీసుకెళ్లమని తెలిపింది. అప్రమత్తమైన ఆటో డ్రైవర్ ఆమెను నేరుగా పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడంతో, రిసెప్షన్ సిబ్బంది ఆమెను సీఐ ఇంద్రసేన రెడ్డి సమక్షానికి తీసుకెళ్లారు. వృద్ధురాలు పిల్లలు పట్టించుకోవడం లేదని, తాను భారమైపోయానని చెప్పగా, సీఐ ఆమెను ఓదారుస్తూ "నీకు మేమున్నాం, ప్రాణం తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదు" అని ధైర్యం చెప్పారు. అనంతరం ప్రజా ప్రతినిధి సహకారంతో ఆమె కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి, ఎస్ఐ అనూష ఆధ్వర్యంలో బ్లూ కోట్స్ సిబ్బందితో కలిసి వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసులు చూపిన అప్రమత్తతతో వృద్ధురాలు ప్రాణాపాయం నుంచి బయటపడగా, కుటుంబ సభ్యులు పెద్దల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులు సూచించారు.



# ఆర్ డి ఆర్ కు కన్నీటి వీడ్కోలు పలికిన అశేష ప్రజానీకం

ప్రజా గొంతుక న్యూస్,( అక్టోబర్ 3) సూర్యాపేట: అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో బుధవారం రాత్రి మరణించిన మాజీ మంత్రి సూర్యపేట నియోజకవర్గ ఇంచార్జీ, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అంతిమయాత్రలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు అశేష ప్రజానీకం పాల్గొని దామన్న అమర హై, శకం ముగిసింది దామన్నకు జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ వేలాదిమంది ప్రజానీకం పాల్గొని తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ,కోర్టు చౌరస్తా, వాణిజ్య భవన్, రాఘవ ప్లాజా, పి ఎస్ ఆర్ సెంటర్, చర్చి కాంపౌండ్, ఖమ్మం క్రాస్ రోడ్ మీదుగా, రెడ్ హౌస్ కు ప్రజల సందర్శనార్థం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ కు ఆర్డిఆర్ పార్థివ దేహాన్ని తరలించారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, వీరాభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం04అక్టోబర్2025

# చెన్నారం గ్రామంలో ఘనంగా దుర్గా దేవి శోభాయాత్ర



వర్ధన్నపేట ప్రజా గొంతుక ఈ కార్యక్రమానికి గణేష్ యూత్ అసోసియేషన్ వారు నిర్వహించడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో వారి యూత్ సభ్యులు అధ్యక్షుడు సముద్రాల బిక్షపతి ఉపాధ్యక్షుడు పంజాల నవీన్ కుమార్ మంద రవి కత్తి అనిల్ మంద పైడి మంద రవి మంద శ్రీనివాస్ మందరాజు మంద సోను కత్తి హరీష్ ఈలే రాజా యూత్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు అందరూ కలిసి ఆఖరి పూజా కార్యక్రమం జరుపుకొని దేవి అమ్మవారిని శోభాయాత్రలో గంగమ్మ వాడికి బయలుదేరడం జరిగినది

## మందు బాటిల్స్ సేకరించి జీవనాన్ని నెట్టుకొస్తున్న అజన్మ బ్రహ్మచారి జబ్బర్ ఖాన్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన అజన్మ బ్రహ్మచారి జబ్బర్ ఖాన్ గత 15 సంవత్సరాలుగా ప్రత్యేకమైన జీవన విధానాన్ని కొనసాగిస్తున్నాడు. పత్రికా ఏజెంట్‌గా, పేపర్ బాయ్‌గా పనిచేస్తూ, తన జీవనోపాధికి తోడ్పడే మార్గంగా గ్రామంలో మద్యం ప్రియులు తాగి వదిలేసిన మందు బాటిల్స్‌ను సేకరించడం ప్రారంభించాడు. సైకిల్‌పై ప్రతి రెండు రోజులకు ఒకసారి గ్రామంలోని వివిధ వీధులు, ప్రదేశాలు తిరుగుతూ ఖాళీ బాటిల్స్ ఏరుకుంటాడు. వాటిని అమ్మి వచ్చే డబ్బుతో తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఉపాధి అవకాశాలు లభించకపోవడంతో ఈ మార్గంలో అడుగుపెట్టిన జబ్బర్ ఖాన్, బాటిల్స్ సేకరించడమే కాకుండా బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడంలోనూ తన వంతు పాత్ర పోషిస్తున్నాడు. ఇలా స్వచ్ఛ భారత్‌లో తనదైన రీతిలో సహకారం అందిస్తున్న అతని కృషి గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటోంది. కానీ అతని ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కష్టపడి పనిచేస్తూ రోజువారీ అవసరాలను నెట్టుకొస్తున్న జబ్బర్ ఖాన్‌కు స్థిరమైన ఆదాయం లేకపోవడంతో జీవన పోరాటం కఠినంగా మారింది. స్వచ్ఛతా సేవకుడిగా గ్రామానికి మేలు చేస్తూనే జీవనం సాగిస్తున్న జబ్బర్ ఖాన్ వంటి వారిని ప్రభుత్వం గుర్తించి ఆర్థిక పరంగా ఆదుకోవాలని, అతనికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## శ్రీశ్రీశ్రీ కాళీమాత దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్ర.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:03:: మద్దూరు న్యూస్:: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా దుర్గాదేవి నిమజ్జన శోభయాత్ర గాగిల్లాపుర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కాళీమాత దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గాదేవిని భక్తులు బుధవారం నాడు సాంప్రదాయంగా గంగమ్మ ఒడికి సాగనంపారు. అంతకు ముందుగా కనకదుర్గమ్మ అమ్మవారిని గ్రామంలోని ఊరేగింపు నిర్వహించారు. శోభయాత్రలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి, యువతీ యువకులు ఆటపాటలు, కోలాటలు, భాజా భజంత్రీలతో, భజనల మధ్య ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో కాళీమాత దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు, యువతి యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

### కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు ఇచ్చిన గుర్రపు బాలరాజు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంపీటీసీ-1 లో ఎంపిటిసిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని మండల ఇంచార్జ్ బండకింది హరిబాబుకు దరఖాస్తు పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడిగా, జిల్లా, రాష్ట్ర లీడర్ గా, మండల యూత్ అధ్యక్షుడిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడిగా పదవులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని నేడు ఎంపిటిసి ఎన్నికలలో పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని కోరారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసి 1 లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తానని దిమా వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యేకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన

# మాజీ వైస్ ఎంపీపీ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి బచ్చన్నపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగృహానికి వెళ్లి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానంతో ఇంటికి వచ్చి శు భాకాంక్షలు తెలియజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందిందని, వారి అండదండలతో బచ్చన్నపేట మండలంలో రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండాఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# గోపాల్ నగర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ..

### గోపాల్ నగర్ కాంగ్రెస్ నాయకుల ముఖ్య సమావేశం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షుడు కోమ్మూరి ప్రతాపరెడ్డి గారి ఆదేశానుసారం గోపాల్ నగర్ గ్రామం కొన్నే రోడ్డుకు పార్క్ వద్ద శనివారం రోజున 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం జరుగుతుందనికాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో మన గ్రామం నుండి ఎవరైనా పోటీ చేయాలి అనుకుంటే, అక్కడికి వచ్చి వారి యొక్క సమాచారం తెలియజేసి దరఖాస్తు పత్రాన్ని కూడా ఇవ్వవచ్చు అని అన్నారు. అలాగే జనగామ డిసిసి అధ్యక్షుడు నిర్ణయం మేరకు పార్టీ ఎవరికి సీటు కేటాయించిన అందరం మద్దతు ప్రకటించి మన అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గోపాల్ నగర్ గ్రామం అంటేనే కాంగ్రెస్ పార్టీ గడ్డ అని ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో నిరూపించడం జరిగిందని, రాబోయే ఎన్నికలలో కూడా మరోసారి ఫలితాలను చూపించే సమయం వచ్చిందని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# పాపన్నపేటలో అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర...

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 3)దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని పాపన్నపేటలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ ఉత్సవాలలో చివరి భాగంగా నేడు అమ్మవారి శోభాయాత్రను తీలకించేందుకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమన్నీ అంగరంగ వైభవంగాభాజా భజంత్రీలతో వాడవాడలో ఉరేగిస్తూ .కోలాటాలడుతూ శోభయాత్ర కన్నుల పండువగా నిర్వహించనున్నారు ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు భక్తుల ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు ఇక పాపన్నపేట పా. చెరువు గంగమ్మ ఓడికి చేరునుంది. ఈ సందర్భంగా శోభాయాత్ర కు విచ్చేసిన భక్తులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే పడి పంటలు బాగా పండలని వేడుకున్నారు



### కొత్త పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా

# దుర్గామాతశోభాయాత్ర...

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 3 )దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ ఉత్సవాలలో చివరి భాగంగా నేడు అమ్మవారి శోభాయాత్రను తీలకించేందుకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమ%శీ%సత్యనారాయణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, పోతరాజుల విన్యాసాలు,భాజా భజంత్రీలతో వాడవాడలో ఉరేగిస్తూ .కోలాటాలడుతూ శోభయాత్ర కన్నుల పండువగా నిర్వహించనున్నారు ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు భక్తుల ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు ఇక కొత్తపల్లి చెరువు గంగమ్మ ఓడికి చేరునుంది. ఈ సందర్భంగా శోభాయాత్ర కు విచ్చేసిన భక్తులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే పడి పంటలు బాగా పండలని వేడుకున్నారు

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం..

– ఉదారత చాటుకున్న 2001 – 2002 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు..




బచ్చన్నపేట, అక్టోబర్3 (ప్రజా గొంతుక): తమతో పదవ తరగతి వరకు కలిసి చదువుకోని అనారోగ్యంతో మరణించిన స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు .

బచ్చన్నపేట మండలంలోని కేసీఆర్ పల్లి గ్రామానికి చెందిన చొప్పరి యకయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. చనిపోయిన మిత్రుడి కుటుంబాన్ని శుక్రవారం 2001 - 2002 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.30 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని వారు భరోసాన్నిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జిగా బండ కింది హరిబాబు

## జెడ్పీటిసి ఎన్నికలలో అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

## కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు..

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రాజకీయం షురూ అయింది. మండల ఇన్చార్జిగా బండ కింది హరిబాబును జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీటు ఆశిస్తున్న జెడ్పీటిసి అభ్యర్థులు దరఖాస్తులను మండల ఇన్చార్జికి అందజేశారు. జెడ్పీటిసి అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు,గిద్దెల రమేష్, వంచ వెంకటరెడ్డి ప్రధానంగా దరఖాస్తు చేసుకోగా, ఎంపిటిసి అభ్యర్థులుగా బచ్చన్నపేట ఎంపిటిసి 1 కు గుర్రపు బాలరాజు, కోడూరి మహాత్మ చారి దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట ఎంపిటిసి 2 కు జిల్లా అనంతలక్ష్మి, రాజేశ్వర్ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ బండ కింది హరిబాబు, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ మాట్లాడుతూ ఈరోజు జెడ్పీటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా 13 మంది దరఖాస్తు చేసుకున్నారని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి ఈ సమాచారాన్ని తీసుకువెళ్తామని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీటు ఎవరికి వచ్చినా అందరూ కలిసి అభ్యర్థి నీ గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిల్లా సందీప్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, చెరుకూరి శ్రీనివాస్, కంఠం కరుణాకర్, గంగరబోయిన మహేందర్, కొండా హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.







